18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
మంగళవారం 3 డిసెంబరు 2024 పేజీలు 8

# మంత్రి నారా లోకేష్ దృష్టికి జిల్లా సమస్యలు

## - ఉండవల్లిలో కలిసిన ఎంపి మాగుంట, రాఘవరెడ్డి -



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ సోమవారం ఉండవల్లిలోని నివాసంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, యువ నేత మాగుంట రాఘవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లాలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా ఒంగోలులోని ఆంధ్రకేసరి యూనివర్సిటీ స్థాపించి చాలా కాలమైనను ఇంకా పెక్కు సదుపాయాలు కల్పించనందున విద్యార్థులు ఇబ్బందిపడుచున్నారన్నారు. ఒంగోలు పార్లమెంట్ పరిధిలో పలు పాఠశాలలో తరగతులు కూడా నిర్మించవలసివున్నదని, వాటి ఏర్పాటుకు అవసరమైన నిధులు మంజూరు చేయవల్సిందిగా కోరారు. నారా లోకేష్ స్పందించి వాటి పరిష్కారానికి తప్పక చర్యలు తీసుకుంటానని తెలియజేశారు.

# విద్యార్థుల భవితకు

# బాటలు వేసేలా సీఎం పర్యటన



**తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రిక అందజేయనున్న సచివాలయ సిబ్బంది - మెనూ ప్రకారమే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలి**

**సమావేశ ఏర్పాట్లు పరిశీలించిన విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి కోన శశిధర్**

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన కార్యక్రమం విద్యార్థుల జీవితాలకు బంగారు బాటలు వేసేలా ఉండాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి కోన శశిధర్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కోన శశిధర్, కమిషనర్ విజయరామరాజు, జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ కలిసి బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలను సోమవారం





పరిశీలించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్ల సమావేశం నిర్వహణపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే సమావేశానికి ఏర్పాట్లను పరిశీలించారు. పాఠశాలలో కలియ తిరిగారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతోనూ మాట్లాడారు. విద్యార్థుల ప్రగతి పత్రాలపై తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చా కార్యక్రమంపై సమీక్షించారు. పాఠశాల ఆవరణలో రంగవల్లులు, టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించే అంశాలపై ఆయన మిగతా 8లో

# 7న 'మెగా పేరెంట్ టీచర్' మీటింగ్

**పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, మెరుగైన ఫలితాలు దిశగా 7న శ్రీకారం**

**వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ ఈనెల 7న పండుగ వాతావరణంలో నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా జిల్లా అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ అర్.గోపాలకృష్ణతో కలిసి మండలస్థాయి అధికారులతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచి మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. అన్ని పాఠశాలలలో నిర్వహించే ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు వేరువేరుగా పాల్గొనేలా ప్రణాళిక రూపొందించాలని ఎంఈఓలను ఆమె ఆదేశించారు. మినీ గోకులం షెడ్డులు, ఫారమ్ పాండ్స్, రూఫ్టాటర్ హార్వెస్టింగ్, హౌసింగ్ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డి.పి.ఓ. వెంకట నాయుడు, డి.ఈ.ఓ. కిరణ్‌కుమార్, సి.పి.ఓ. వెంకటేశ్వర్లు, పరిశ్రమల జిఎం శ్రీనివాసరావు, హౌసింగ్ పి.డి. శ్రీనివాస ప్రసాద్, మైన్స్ డి.డి. రాజశేఖర్, ఏ.పి.సి.పి.డి.సి.ఎల్. ఎస్.ఈ రమేష్, డ్వామా పి.డి. జోసఫ్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా పర్యటన నిమిత్తం తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ తుషార్ డూడి పరిశీలించారు. ఈనెల7న జిల్లా పర్యటన నిమిత్తం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో హెలీప్యాడ్ ఏర్పాటు ప్రదేశాన్ని, బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌ను, నిర్మాణంలో వున్న పాఠశాల భవనాన్ని, చుట్టుపక్కల ప్రదేశాలను సోమవారం పరిశీలించారు. భద్రతా పరంగా పోలీస్ అధికారులు తీసుకోవలసిన చర్యల గురించి పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవలసిన చర్యలు, పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు వచ్చి వెళ్లడానికి అనుకూలంగా ప్రవేశ మార్గాలను ఏర్పాటు చేసేలా అధికారులతో చర్చించారు. అనంతరం రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి కోన శశిధర్, మిగతా 8లో



# మా భూమిని కాపాడండి

**ఆక్రమించిన భూ కబ్జాదారులు**

**పొలంలోకి రాకుండా కంచె ఏర్పాటు**

**కన్నీటి పర్యంతరమైన బాధితురాలు**

**తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత**

**విచారణ జరిపి న్యాయం చేస్తామన్న తహసీల్దార్**



తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మీకోసం నిర్వహించారు. తహసీల్దార్ మా భూమిని భూ ఆక్రమదారుల నుంచి కాపాడాలని తహసీల్దార్ యు.విజయ భాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు. తర్లుపాడు మండలంలోని కారుమానుపల్లి గ్రామ ఇలాకాలో సర్వే నెంబర్ 77/9లో రెండెకరాల భూమిని 2005లో అసైన్మెంట్ కమిటీలో షేకుపూల మహాభూబి భర్త ఖాదర్‌భాషా (లేట్ )పేరు మీద మంజూరు చేశారు. అప్పటినుంచి కొంతకాలం వరకు భూమిని సాగు చేస్తూ జీవనం సాగించారు. కాలక్రమేనా తన భర్త మరణించడంతో సాగుకు ఆటంకం ఏర్పడింది. ఇది




అదునుగా చూసుకున్న భూ కబ్జాదారుడు నా పేరును తొలగించి పోలేబోయిన వెంకటేశ్వర్లు అనే వ్యక్తి పోలేబోయిన రవణమ్మ పేరును ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారని, పాస్ పుస్తకం కూడా మంజూరు చేశారని భోరున విలపించింది. చేను చుట్టూ కంచె వేసి పొలం లోకి సాగు చేసుకునేందుకు రానివ్వకుండా తాళం వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అసైన్‌మెంట్ కమిటీ ద్వారా వచ్చిన భూమి రద్దు చేయకుండా ఇంకొకరికి ఆన్‌లైన్‌లో ఎక్కించి పాసు పుస్తకాలు ఇచ్చారని కన్నీటి పర్యంతమైంది. అదే విధంగా తర్లుపాడు మండలం చెన్నారెడ్డి పల్లి గ్రామ ఇలాకాలో గల సర్వే నంబర్ 170/1 లో 2.40 సెంట్ల భూమి తాడిబోయిన పెద్దక్క పేరు మీద 2016 వరకు ఆన్‌లైన్‌లో ఉండి పాసు మిగతా 8లో

## కార్తీకమాసం చివరిరోజు పూజల్లో భక్తులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల చీలు రోడ్డులో వేంచేసి ఉన్న రుక్మిణీ సమేత పాండురంగ స్వామి వారి దేవాలయ ప్రాంగణము నందు కార్తీక మాసం ఆఖరి రోజును పురస్కరించుకుని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని. అరటి డొప్పల్లో పోలమ్మ దేవతను స్వర్గానికి పంపించడం జరిగినది.కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు అని ఆలయ అర్చకులు రొంపిచర్ల కేశవాచార్యులు తెలియజేశారు.

## విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



అద్దంకి, మేజర్‌న్యూస్: స్థానిక భవిత విద్యావనరుల కేంద్రంలోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు 25 మందికి దుప్పట్లు పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది.అప్పికట్ల శ్రీనివాసరావు అనూరాధ(బెంగుళూరు) దంపతుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా మండల విద్యాశాఖాధికారి భూదాటి సుధాకరరావు చేతులమీదుగా పంపిణీ అందించడం జరిగినది. యం. ఈ.ఓ. సుధాకరరావు మాట్లాడుతూ భవిత కేంద్రములోని విద్యార్థులకు దాతలు అందిస్తున్న సహకారం మారువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్టు డా:ఇందిరా ప్రియదర్శిని, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు యమ్.వేదవతి, కొంగల శ్రీనివాసు, పాలపర్తి యోనా, ఆయా లక్ష్మీ పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో రక్తదానం



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో 435వ రక్తదానం సోమవారం జరిగింది. రక్తహీనత సమస్యతో బాధపడుతున్న కొత్తమాసు లక్ష్మీ కోటేశ్వరమ్మ కు వైద్యులు అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరమని చెప్పగా, రోటరీ బ్లడ్ బ్యాంకు డైరెక్టర్, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు ప్రోత్సాహం తో అద్దంకి పట్టణంకు చెందిన మారం సత్య సురేంద్ర కుమార్ రక్త దానం చేశారు.సోమవారం జరిగిన ఈ కార్యక్రమంతో చుండూరి మురళీ సుధాకరరావు ప్రోత్సహించిన 435 వ రక్తదానం. ఈ కార్యక్రమంలో రోటరీ ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, ఏ జీ పి వై రమేష్ బాబు పాల్గొన్నారు.చుండూరి మురళీ సుధాకరరావుని, రక్త దాత సత్య సురేంద్రకుమార్ ని రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అభినందించారు.

## అసెంబ్లీ ప్రజా సమస్యల పరిష్కార విభాగం ఇన్‌ఛార్జిగా బట్టు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ప్రజా సంకల్ప వేదిక పరిధిలో ప్రజా సమస్యల పరిష్కార విభాగం వేమూరు నియోజకవర్గ ఇన్చార్జిగా భట్టిప్రోలు మండలం భట్టిప్రోలు గ్రామానికి చెందిన బట్టు సురేష్ బాబును నియమించినట్లు ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షులు మదిరె రంగ సాయి రెడ్డి ప్రకటించారు.సోమవారం ఆయన మీడియాకు విడుదల చేసిన ఒక లేఖలో రాష్ట్రంలోని పలు నియోజకవర్గాలకు ప్రజా సమస్యల పరిష్కార విభాగం ఇన్చార్జిలను ప్రకటించారు.ఈ క్రమంలో వేమూరు నియోజకవర్గంనకు సురేష్ ను నియమించినట్లు తెలిపారు. ఇన్చార్జిగా నియమితులైన సురేష్ మాట్లాడుతూ ఇంతటి బాధ్యతను తనపై నమ్మకంతో అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు రంగ సాయి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ప్రజా సంకల్ప వేదిక సభ్యులకి ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా విజయ్‌బాబు జన్మదిన వేడుకలు



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నల గడ్డ విజయబాబు జన్మదిన వేడుకలు సోమవారం వేమూరు లో ఘనంగా జరిగాయి. స్థానిక ఎన్టీఆర్ పురవేదిక వద్ద జరిగిన జన్మదిన వేడుకల్లోముఖ్య అతిథులుగా మాజీ మంత్రి వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు, మాజీ మంత్రివర్యులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా విజయబాబుచే కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆనందబాబు మాట్లాడుతూ పార్టీలో క్రమశిక్షణ గల నాయకుడిగా నిబద్ధత తో పనిచేస్తారన్నారు.మాజీ మంత్రి అలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రాజకీయాలలో విలువలకు ప్రాధాన్యత నిచ్చే మనిషి విజయ బాబు అన్నారు.జర్నలిస్టుగా,రాజకీయ నాయకునిగా,విద్యా దాతగా మూడు విభాగాల్లో తనకంటూ ప్రత్యేకత కనబరిచే వ్యక్తి విజయ బాబు ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం విజయబాబు మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయాల్లో తనకు అండగా ఉండి నడిపించిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబుల కు అన్నివేళలా సహకారంగా ఉండి రాజకీయాల్లో కొనసాగుతానని తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు దండే సుబ్బారావు, మైనేని మురళీకృష్ణ,తమ్మ శివారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, భట్టిప్రోలు మాజీ వైస్ ఎంపీపీ యడ్ల జయశీలరావు, జనసేన పార్టీ నేత వూసా రాజేష్,దొప్పలపూడి సుధాకర్,మన్నే పసి,బెల్లంకొండ వెంకటేశ్వర్లు,గవిని లక్ష్మీదుర్గ,గంటా స్వాతి,అబ్బన గూడవల్లి మాజీ సర్పంచ్ విజయలక్ష్మి లు పాల్గొన్నారు

## ప్రకృతి సిద్ధమైన ఆహారాన్ని భుజించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల పరిషత్ సమావేశ హాలు నందు సోమవారం ప్రకృతి వ్యవసాయానికి సంబం ధించి మాస్టర్ ట్రైనర్ నీలం ప్రకాష్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపీ డీ వో ఎస్ వెంకట రమణ అధ్యక్షతన రబీ డ్రైసోయింగ్ విత్తనాలు(ఆర్డీఎస్ కిట్స్)పంపిణీ జరిగింది.ఈకార్య క్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వాణిశ్రీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్.డి.ఎస్ కిట్స్ వల్ల ఉపయోగాలు గురించి వివరిస్తూ రైతులందరి పొలం లో విత్తనాలను ఉపయోగించుకుని ప్రకృతి వ్యవసాయం అందరు చేయాలన్నారు.ప్రకృతి వ్యవసాయం లో పండిన కూరగాయలు,ఆకుకూరలు తినాలి అని ప్రతిసోమ వారం ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా పెడుతున్న కూరగాయలను అందరు కొనుగోలు చేసి తినాలి అని ఈ అవ కాశం అందరు సద్వినియోగం చేసు కోవాలి అని తెలియ చేసారు. ఏపిఎం శ్రీమన్నారాయణ మాట్లా డుతూ ప్రతి గ్రామంలోని సమైఖ్య సంగాలలో ప్రకృతి వ్యవసాయం గురించి డ్వాక్రా యానిమేటర్ల ద్వారా ప్రకృతి వ్యవసాయం బలోపేతం చేయడంలో మావంతు కృషి చేస్తామన్నారు.ఈ కార్య క్రమంలో ఏ.ఓ. మీరయ్య,ఈ. ఓ.పి.ఆర్.డి టి ఊహరాణి, ఏ.పి.ఓ.శివ పార్వతి,ఇంటర్నల్ కమ్యూనిటీ రీసెర్చ్ సభ్యులు, యూనిట్ ఇన్చార్జిస్ పాల్గొన్నారు.

## ఆదాని, అంబానీ బాధలే కాదు పేదలగోడు ఆలకించండి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అపర కుబేరులైన ఆదానీ అంబానీలకు ఏమాత్రం ఇబ్బంది కలుగుతుందని తెలిసినా పుటాహుటీగా లోపాయికారి ఒప్పందాలతో యుద్ధ ప్రాతిపదికన సాయం చేస్తారని అదే పేదవాడు గూడు లేదు అని గోడు వెళ్ళబుచ్చిన చూసి చూడనట్టు వ్యవహరిస్తారని అన్నారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు.బాపట్ల పట్టణం మూడో వార్డు రైలుపేట సచివాలయం నందు సామూహిక అర్జీలు సమర్పణ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా బి కే యం యు జిల్లా కార్యదర్శి జెల్ది భాగ్య శ్రీధర్, మహిళ సమైక్య జిల్లా కార్యదర్శి రత్నకుమారి అధ్యక్షతన ధర్నా నిర్వహించి సచివాలయ సిబ్బందికి 30 అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గడచిన ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ఇల్లు లేని పేదల ముసుగులో ఉన్న వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు పట్టణాల్లో సెంటు పల్లెల్లో రెండు సెంట్లు స్థలాలు కేటాయించి 1,80,000 ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించారని పునాదులు కూడా సరిపోవని మా మా పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారని, గెలిచిన అనంతరం ఇల్లు లేని పేదవాడు లేకుండా చేయాలనే సంకల్పంతో ప్రతి ఒక్కరికి పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షలు అందిస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు పోలిరెడ్డి, కొండల రెడ్డి, మహాలక్ష్మి, సీతారామమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ దళాల నిధికి విరివిగా విరాళాలు ఇవ్వండి




బాపట్ల, మేజర్‌న్యూస్: దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన సైనికుల కుటుంబాల సహాయార్థం విరాళాల సేకరణలో జిల్లా అధికారులందరూ సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్ తెలిపారు. సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి సంబంధించి రూపొందించిన గోడపత్రికను సోమవారం కలెక్టరేట్ నందు ఆయన ఆవి ష్కరించారు. సైనికుల కుటుంబాల సహాయార్థం విరాళాల సేకరణలో అధికారులు సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి కోరారు. జిల్లా సైనిక సంక్షేమ శాఖ వారు రూపొందించిన స్టిక్కర్లను జిల్లా అధికారులు అందరూ వారి సిబ్బందిచే కొనుగోలు చేయించాలన్నారు. అధిక మొత్తంలో విరాళాలు సేకరించడం ద్వారా సైనిక కుటుంబాలను ఆదుకోవచ్చు న్నారు. ఆ నిధిని జిల్లా సైనిక సంక్షేమ శాఖ వారికి అందిం చాలని ఆయన తెలిపారు.జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్యామ్ సన్, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆలయాన్ని సందర్శించిన దేవాదాయశాఖ అధికారి



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలంలోని మణికేశ్వరం గ్రామంలో గల శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయాన్ని, దేవాదాయ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్. శ్రీని వాస రావు సోమవారం సందర్శిం చారు. ముందుగా స్వామి వారిని దర్శించు కు న్నారు. అనంతరం ఆలయ ప్రహారీ గోడ, రాజగోపురం నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఐటి డిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరి ము ల్లా, ఈఓ వాసు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వెల్లటూరు గ్రామపార్టీ అధ్యక్షులుగా వాకా



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: సంక్షేమ సృష్టికర్త వైయస్ జగన్మోహన్ రెడ్డి అని వేమూరు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు అన్నారు. వైఎస్ఆర్సిపి నూతన గ్రామపార్టీ కమిటీలను నియమిస్తున్న సందర్భంగా సోమవారం భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామంలో అశోక్ బాబు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళతానని చెప్పిన చంద్రబాబు అప్పులపాలు చేసి మద్యాంధ్రప్రదేశ్ గా మారుస్తున్నారన్నారు.అనంతరం నూతన గ్రామ పార్టీ కమిటీ అధ్యక్షులుగా వాకా వెంకటేష్ ను గ్రామస్తుల సూచనలు సలహాలను పరిగణలోకి తీసుకొని నియమిం చారు. అధ్యక్షునితో పాటు నలుగురు ప్రధాన కార్యదర్శిలు,నలుగురు కార్యదర్శులతో కూడిన కమిటీలను నియమించారు.

## 'సూర్య' కథనానికి స్పందన



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: సోమవారం నేటి దినపత్రిక సూర్యలో వేపచెట్టు విద్యుత్ స్తంభం అనే శీర్షిక రావడంతో విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి అక్కడ విద్యుత్ స్తంభాన్ని తీసుకెళ్లి వేశారు. ప్రొక్లెయిన్ కోసం వెయిట్ చేస్తున్నామని విద్యుత్ ఏఈ తెలిపారు. ఇంకా గ్రామంలో 10 పోల్స్ డ్యామేజ్‌లో ఉన్నాయని వాటిని త్వరలో మారుస్తున్నామని ఆయన అన్నారు.

## సమరసతా సేవ ఫౌండేషన్ 10వ వార్షికోత్సవం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని కస్తూర్బా స్కూలు నందు సమరసత సేవా ఫౌండేషన్ 10వ వార్షికోత్సవం సందర్భంగా హాస్టల్ పిల్లలను కలసి వారి యోగక్షేమాలు తెలుసుకొని ఎస్ఎస్ఎఫ్ చేస్తున్న కార్యక్రమాల గురించి, జనవరి 5వ తేదీన విజయ వాడలో జరగనున్న హైందవ శంఖారావం మహాసభ గురించి అవగాహన చేయడం జరిగినది. అనంతరం స్వీట్స్ పంచడం జరిగినది ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా సహ కన్వీనర్ గోవర్ధని, మండల మహిళా కన్వీనర్ పద్మావతి, మండల సహ కన్వీనర్ కొండయ్య, ప్రిన్సిపల్ సుశీల, టీచర్స్, ఖండ ధర్మప్రచారక్ అచ్యుతరావు పాల్గొన్నారు.



## పోక్సో కోర్టు సంచలన తీర్పు

### మైనర్ బాలిక అత్యాచార కేసులో నిందితుడికి మరణించేంత వరకు జైలు శిక్ష, జరిమానా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మైనర్ బాలిక అత్యాచారం కేసులో నిందితుడుకి మరణించేంత వరకు జైలు శిక్ష, జరిమానాను ఒంగోలు ఫోక్సో కోర్టు విధించింది. నిందితుడుకి శిక్ష పడటంతో కీలకంగా వ్యవరించిన పోలీస్ అధికారులు సిబ్బందిని ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందనలు తెలియ జేశారు. కంభంలోని ఓ స్కూల్లో విద్యను అభ్యసిస్తున్న బాలికతో అదే స్కూల్‌లో మ్యాథ్స్ టీచర్‌గా పని చేస్తున్న షేక్ మొహమ్మద్ అప్సర్ బాషా (32) చనువుగా ఉంటూ ఫోన్లో చాటింగ్ చేస్తూ అసభ్యకరంగా వ్యవహరిస్తున్నాడని స్కూల్ ప్రిన్సిపాల్‌కి కంప్లైంట్ ఇవ్వగా అతన్ని స్కూల్ నుండి తొలగించారు. మళ్ళీ కొంతకాలం తర్వాత అతను ఒంగోలులో చదువుకుంటున్న ఆ మైనర్ బాలికకు(15) మాయమాటలు చెప్పి 06.08.2017న తనతో హైదరాబాదు, నరసరావుపేట నగరాలకు తీసుకెళ్లి శారీరకంగా కలిసిన ఘటనలో ఒంగోలు టూ టౌన్ పీఎస్‌లో పోక్సో యాక్ట్ క్రింద కేసు నమోదు చేసి అప్పటి ఒంగోలు డిఎస్పీలు సమగ్ర దర్యాప్తు చేపట్టి ముద్దాయిని అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. అనంతరం పోలీసులు సమయానుసారం సాక్షులను కోర్ట్ నందు హాజరు పరుచగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్. వసుంధర ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో ప్రత్యేక పోక్సో మానిటరింగ్ టీం ద్వారా సమర్థవంతంగా ట్రయల్ నడిపి సరైన సాక్షాదారాలతో నిందితుడుపై పలు సెక్షన్‌ల క్రింద నేర నిరూపణ చెయ్యడంతో 2.12.2024న ఒంగోలులోని పోక్సో కోర్ట్ ఇంచార్జి జడ్జి టి.రాజా వెంకటాద్రి నిందితుడుకి మరణించేంత వరకు జైలు శిక్ష, రూ.25,000 జరిమానా విధించారు. అదే విధంగా భాదితురాలకి రూ.7లక్షల పరిహారం అందేలా చూడాలని జిల్లా న్యాయసేవ అధికార సంస్థను కోర్టు ఆదేశించింది. సదరు కేసులో ముద్దాయికి శిక్ష పడటంలో కృషిచేసిన అప్పటి ఒంగోలు డిఎస్పీలు గుంటుపల్లి శ్రీనివాసరావు, బి. శ్రీనివాసరావు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్. వసుంధర, కోర్ట్ లైజన్ ఏఎస్ఐ ఈ.వి స్వామి, కానిస్టేబుల్ ఎం. యల్లమంద, ఒంగోలు టూ టౌన్ హెడ్ కానిస్టేబుల్ టి. శ్రీనివాసరావులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని సచివాలయాలలో సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని ఎంపీడీఓ వి.జ్యోతి అన్నారు. సోమవారం ఆమె మండలంలోని బసవన్నపాలెం, పెదకొత్తపల్లి సచివాలయాలను పరిశీలించారు. బసవన్నపాలెం సచివాలయానికి వెళ్లిన క్రమంలో అక్కడ ఇద్దరు, ముగ్గురు మాత్రమే సిబ్బంది ఉన్నారు. ఎంపీడీఓ సచివాలయానికి వెళ్లి కూర్చున్న తరువాత 15 నిముషాల తరువాత రావడం ఎంపీడీఓ గమనించారు. ఈ క్రమంలో సచివాలయ సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని లేకుంటే వారికి శాలరీలో కోత విధిస్తామని హెచ్చరించారు. సచివాలయంలో పని చేసే వారందరూ సచివాలయ సిబ్బందిగానే పరిగణిస్తామని వారు వేరే డిపార్ట్మెంట్ అంటూ మాట్లాడడానికి వీలు లేదని అన్నారు. ఉన్నతాధికారులనుండి వచ్చే ఆదేశాలను తప్పని సరిగా పాటించాలని ఎవరికీ మినహాయింపులు లేవని ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం వివిధ రకాల సర్వేలు జరుగుతున్నాయని వాటిలో సచివాలయ సిబ్బంది అందరూ పాలు పంచుకోవాల్సిందేనంటూ స్పష్టం చేశారు. ప్రతి రోజు మండలంలోని అన్ని సచివాలయాల డీఏలు 10.45 నిముషాలలో హాజరు పంపాలని ఆమె ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పెదకొత్తపల్లి సచివాలయంలో స్వర్ణ పంచాయతీ ఎంతవరకు పూర్తి చేశారన్న అంశాలను ఎంపీడీఓ, ఈఓపీఆర్డీ రఘుబాబు 'పరిశీలించారు' కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వారి వెంట ఉన్నారు.

## విద్యార్థులకు సైకిల్స్ వితరణ



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తానా వారి సౌజన్యంతో నం సాయపాలెంకి చెందిన డా. శ్రీనివాసుల విజయ రాంబాబు ఫౌండేషన్ ద్వారా బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతుల మీదగా పాఠశాలకు వెళ్ళే పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, డా. శ్రీనివాసుల విజయ రాంబాబు, కృషి బాబు, దీవి రాము, మందపాటీ ఆంద్రేయ తదితరులు పాల్గొన్నారు.

## విహార యాత్ర పేరుతో పిల్లల వద్ద డబ్బులు వసూళ్ళు : దాసరి రవి

### దేవరపాలెం జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని 'మీకోసం'లో ఫిర్యాదు



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా విద్యాశాఖ అనుమతి లేకుండా విహార యాత్ర పేరుతో పిల్లల వద్ద డబ్బులు వసూళ్ళు చేసి, ఎక్కడికి తీసుకెళ్లకుండా డబ్బులు నొక్కేసిన చీమకుర్తి మండలం దేవరపాలెం జెడ్పీ హైస్కూల్ హెడ్ మాస్టర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ వాసి, కాంగ్రెస్ నాయకులు దాసరి రవి డిమాండ్ చేశారు. సోమవారం ప్రకాశం భవనంలోని మీకోసంలో జిల్లా అధికారులకు హెడ్ మాస్టర్‌పై ఫిర్యాదు చేశారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా విహార యాత్ర పేరుతో రూ 150 పిల్లల నుండి ఒక్కక్కరి దగ్గర రూ 1000 చొప్పున రూ లక్షా 50 వేలు వసూళ్ళు చేశారని అర్జీలో పేర్కొన్నారు. వివాహ యాత్ర పేరుతో పిల్లల వద్ద డబ్బులు గుంజిన హెచ్‌ఎంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అదే విధంగా నాడు- నేడు పనుల్లో కూడా అవకతవకలు జరిగాయని, వాటిపై కూడా విచారణ చేపట్టి నిజ నిజాలు తేల్చి దోషులను కఠినంగా శిక్షించాలని దాసరి రవి కోరారు.

## కాలుష్యాన్ని నివారిద్దాం.... పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

కనిగిరి, మేజర్‌న్యూస్: జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవము పురస్కరించుకొని 'శుభ్రమైన గాలి, పచ్చని భూమి స్థిరమైన జీవన దిశగా ఒక అడుగు' అనే నినాదంతో కనిగిరి పురపాలక సంఘం, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలోని పామూరు బస్టాండ్ నందు కార్యక్రమం నిర్వహించారు. మానవాళిని ముప్పుతెప్పులు పెట్టే వాటిలో పర్యావరణ కాలుష్యం ప్రధానమైనదని కనిగిరి పురపాలక సంఘం చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలని కోరారు. చిన్న దూరాలకు కాలినడకన సైకిల్ వాడకం దూరప్రాంతాలకు ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకోవాలని అన్నారు. కాలుష్యం వలన జీవులకు ఊపిరాడదని దీంతో శ్వాసకోశ వ్యాధులు తీవ్రమవుతున్నాయని గుండె, మధుమేహం, క్యాన్సర్లు, బ్రెయిన్ స్ట్రోక్ వంటి జబ్బులకు దారి తీసే ప్రమాదం ఉందని దీంతో పాటు జ్ఞాపక శక్తి ఏకగ్రత కూడా కోల్పోతారని అవగాహన కలిగించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటితేనే భవిష్యత్తు అని



అన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో నిబంధనలు పాటించడమే ఏకైక మార్గమని సూచించారు. ప్లాస్టిక్ వస్తువులు సంచులు వాడకం భారీగా పెరగడం వలన కూడా కాలుష్యాన్ని కారణమని ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వస్తువులపై నిషేధం ఉన్నదని వాటిని ప్రజలు పాటించి గుడ్డ సంచులు ఉపయోగించాలని అన్నారు. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జీఎస్ అండ్ జి.డి.కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, పుర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకొత్తపల్లి గ్రామంలో బంగారం చోరీ

### ఐదున్నర సవర్లు బంగారం ఆభరణాలు తస్కరణ

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్దకొత్తపల్లి గ్రామంలో ఇంటి మెయిన్ డోర్ తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలను తస్కరించారు. ఈ సంఘటన సోమవారం వెలుగు చూసింది. పెద్దకొత్త పల్లి గ్రామానికి చెందిన కాటాభారతి, శేషారెడ్డి బెంగళూరులో కుమారుడు వద్దకు సెప్టెంబర్ 11 తేదీ వెళ్లారు. తిరిగి సోమవారం స్వగ్రామమైన పెద్దకొత్త పల్లి వచ్చే వరకే ఎవరో గుర్తుతెలియని దుండగులు తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న ఐదున్నర సవర్లు బంగారు గొలుసు, ఉంగరాలు, రూ.30 వేలు నగదు దొంగిలించుకు వెళ్లారని మద్దిపాడు పోలీసులకు ఫిర్యాదు చేయగా మద్దిపాడు పోలీసులు దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. దుండగులు తస్కరించిన తీరును క్లూస్ టీం ద్వారా వేలిముద్రల సేకరించి దొంగతనం జరిగిన తీరుతో మెయిన్ డోర్ పగలగొట్టడం మంచి పనితనం కలిగిన దొంగల వల్లే అవుతుందని మద్దిపాడు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## మార్కెట్‌లోకి టాటా మోటర్స్ ధృడమైన ట్రక్కులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: భారతదేశ అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ దారుగా టాటా మోటార్స్ రాష్ట్ర మౌలిక సదుపాయాల అభివృద్ధికి తోడ్పాటు నందించడంలో హెవీ డ్యూటీ టిప్పర్లు, ట్రక్కులు, ట్రాక్టర్‌ల సమగ్ర శ్రేణితో విభిన్న మొబిలిటీ అవసరాలను తీర్చడానికి రూపొందించబడింది. టాటా మోటార్స్ తన ఫ్లాగ్‌షిప్ ప్రైమా ప్లాట్‌ఫామ్‌లో విస్తృత శ్రేణి పరిష్కారాలను అందిస్తుంది. అధిక ఉత్పాదకత, ప్రీమియం, ఎర్గోనామిక్ క్యాబిన్‌ల కోసం నిర్మించబడింది. ఎక్కువ గంటలు కూడా అలసట లేకుండా డ్రైవింగ్ చేసేలా ఉత్తమ ఫీచర్లను అందిస్తుంది. టాటా మోటార్స్ ట్రక్స్ వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ రాజేష్ కౌల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వేగవంతమైన మౌలిక సదుపాయాల వృద్ధి సిమెంట్, నిర్మాణం, మైనింగ్‌తో సహా కీలక పరిశ్రమల విస్తరిస్తున్న అవసరాలకు సహాయం చేయడానికి బలమైన, సమర్థవంతమైన కార్గో పరిష్కారాలను కోరుతోంది. ఈప్రాంతం ప్రతిష్టాత్మకతకు మద్దతుగా నిర్మించబడిన తన విస్తృత శ్రేణి ఇంధన సమర్థవంతమైన, విశ్వసనీయ, సురక్షితమైన వాణిజ్య వాహనాలతో ఈ డిమాండ్‌ను తీర్చడానికి టాటా మోటార్స్ సిద్ధంగా ఉంది. మా ఉత్పత్తులు మా కస్టమర్, కేంద్రిత విధానం, వినూత్న పరిష్కారాలతో రాష్ట్ర పురోగతికి సహాయపడటంలో సమగ్ర పాత్రను పోషిస్తూ, అవసరమైన వస్తువులను సజావుగా తరలించడానికి అవసరమైన పనితీరు, దృఢత్వాన్ని అందజేస్తామని తెలిపారు. వాహనాలను డెలివరీ చేయడంతో పాటు, టాటా మోటార్స్ తన సంపూర్ణ సేవా 2.0కార్యక్రమం ద్వారా వినియోగదారులకు మద్దతునిస్తోంది.

## పురపాలక సంఘానికి ఎన్నికలు నిర్వహించాలి: కాంగ్రెస్



కందుకూరు, మేజర్ న్యూస్ : కందుకూరు మున్సిపాలిటీ ఎన్నికలు వెంటనే జరపాలని సబ్ కలెక్టర్, మున్సిపాలిటీ కమిషనర్ కు కందుకూరు నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి/ కోఆర్డినేటర్ సయ్యద్ గౌస్ మొహిద్దీన్ కోరారు కందుకూరు పురపాలక సంఘమునకు గత మూడు దఫాలుగా మున్సిపాలిటీ ఎన్నికలు జరగటం లేదు. చివరిసారిగా జూలై 2007లో మున్సిపాలిటీ ఎన్నికలు జరిగినవి. తర్వాత అనగా 2012లో గాని 2017లో గానీ మరియు 2022లో గాని మున్సిపాలిటీ ఎన్నికలు జరుగలేదు. కోర్టులో కేసులు ఉన్నాయి అన్న నెపంతో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఎన్నికలు జరపలేదు. ఎన్నిక ఓడిపోతామని ప్రతిపక్షాలు, ఎన్నికలు జరపడం ఖర్చు దండగని పాలపక్షం వారు ఎవరికివారు బాధ్యత రాహిత్య ప్రదర్శించారు అన్నారు. కౌన్సిల్ లేనందున ప్రజాపాలన లేదు. అంతా ప్రభుత్వ అధికారుల పాలన అయింది. ప్రజాపాల లేని కారణంగా కందుకూరు పట్టణంలో అభివృద్ధి కుంటుబడింది అన్నారు. వెంటనే ఎన్నికలు నిర్వహించాలని వినతి పత్రం అందజేశారు.

## ఏపి నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అదనపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పి.శివశంకర్

పొదిలి, మేజర్‌న్యూస్: విజయవాడలో జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది. పి.శివశంకర్‌ని నియమించడం పట్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్స్, దేవలూటి శంకర్, ముత్తుకూరి చిరంజీవి, మాదాసు రంగనాయకులు, నల్లబోతుల శ్రీనివాసులు,



బాలయ్య, శ్రీనివాసులు, డి.కాశిరావు, ఎ.కాశయ్య, కౌలూరి శ్రీనివాసులు, రమణ, కల్లూరి వెంకటేశ్వర్లు, కేతిగుంట్ల సుబ్బారాయుడు, గోపి, శ్రీధర్, కనిగిరి బాల వెంకటరమణ, బొప్పరాజు రమణయ్య, నారాయణ, చందలూరి శ్రీనివాసులు, తుంబేటి సుబ్రహ్మణ్యం తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే ముత్తుములకు సన్మానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని పట్టణంలోని 7వ వార్డుకు చెందిన యువకులు మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర పిఎసి సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే కి పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, 7వ వార్డు నాయకులు బిల్లా రమేష్ యాదవ్, యువకులు పాల్గొన్నారు.

## పేస్‌లో అటల్ ఎఫ్‌డిపి ప్రారంభం



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో రెండు వారాల ఫేస్ టు ఫేస్ అటల్ అడ్వాన్స్డ్ ఎఫ్‌డిపి ఈనెల 2 నుండి 14వ తేది వరకు ఆన్ వియల్ఎస్ఐ ట్రెండ్ ఆన్ నెట్‌వర్క్ ఆన్ చిప్ అండ్ ఇట్స్ అప్లికేషన్స్ కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఎఐసిటిఇ న్యూఢిల్లీ అటల్ అకాడమి ఆధ్వర్యంలో స్పాన్సర్ చేశారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డా.బి.నరేష్ కుమార్ రెడ్డి, ఎమర్జింగ్ లోపవర్ బై డైరెక్షనల్ ఎన్ఓసి రూటర్ టెక్నిక్స్‌పై పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి వివిధ ఇంజనీరింగ్ కళాశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.యం.శ్రీధర్, ఇసిఇ విభాగాధిపతి, ప్రొఫెసర్ డా.యం.అప్పారావు, అధ్యాపక బృందం, డీన్ అకడమిక్స్, డీన్ ఆర్‌డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు సాంకేతికపై అవగాహన



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రపంచ కంప్యూటర్ సాక్షరత దినోత్సవం సందర్భంగా దామచర్ల సక్కుబాయమ్మ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, జిపి హైస్కూల్ సంయుక్తంగా ఒక ప్రత్యేక కంప్యూటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు కంప్యూటర్ గురించి అవగాహన కల్పించడం, ఆధునిక సాంకేతికత ప్రాముఖ్యతను వివరించడం ప్రధాన ఉద్దేశ్యంగా తీసుకోబడింది. కంప్యూటర్ అవగాహన కార్యక్రమం అనంతరం, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ స్థానాన్ని సాధించిన విద్యార్థులకు, ద్వితీయ స్థానాలను సాధించిన వారికి ప్రత్యేక బహుమతులు అందించారు. ఈ సందర్భంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యేశ్వరులు మాట్లాడుతూ ప్రపంచ కంప్యూటర్ సాక్షరత దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు కంప్యూటర్ సాక్షరత గురించి అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యం. ఈ కార్యక్రమం విద్యార్థులలో ఆధునిక సాంకేతికత మీద అవగాహన పెంచే అద్భుతమైన అవకాశం అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, డిగ్రీ కాలేజ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు సుష్మా, హేమ పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ప్రభుత్వం కృషి



బాపట్ల, మేజర్‌న్యూస్: విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. స్థానిక బాపట్ల ఉన్నత పాఠశాలలో స్టూడెంట్స్ అసెంబ్లీకి కలెక్టర్ సోమవారం హాజరయ్యారు. అసెంబ్లీ కార్యక్రమంలో జాతీయ జెండాను జిల్లా కలెక్టర్ ఎగర వేశారు. విద్యార్థుల నుంచి గౌరవ వందనం ఆయన స్వీకరించారు. తదుపరి విద్యార్థులతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు కష్టపడే చదివి, క్రమశిక్షణతో మెలిగినప్పుడే ఉన్నత స్థాయికి చేరుకోగలరని కలెక్టర్ తెలిపారు. మంచి పౌరులుగా ఎదిగే అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలన్నారు. ప్రతి మనిషికి బాల్యం బంగారం లాంటిదని కలెక్టర్ చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించే సమావేశం డిసెంబర్ 7వ తేదీన బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరుగుతుందని విద్యార్థులకు తెలిపారు. రాష్ట్రస్థాయి కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతున్నారని చెప్పారు. పాఠశాలలకు అరుదైన గౌరవం దక్కిందన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, ప్రవర్తన, నైతికత, నైపుణ్యాలను మెరుగులు దిద్దాలనే ఉన్నత లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యార్థులంతా బాగా చదువుకోవాలి, ఆడాలి, సంతోషంగా ఉండాలంటూ విద్యార్థులలో స్ఫూర్తిని నింపారు. మీ తల్లిదండ్రులు ముగ్గుల పోటీలు, టగ్గాఫ్ వార్ పోటీలలో పాల్గొనే బాధ్యత విద్యార్థులదేనన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,ఆర్డీవోలు, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ నిర్వహించిన జాయింట్ కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రతి సోమవారం నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో డిసెంబర్ 2న గ్రీవెన్స్ నందు 103 అర్జీలు నమోదు చేశామని తెలిపారు జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను పూర్తిస్థాయిలో పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూ ఆక్రమణలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిశీలించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు.భూ ఆక్రమణలపై మండల స్థాయిలో అధికారులు ప్రతి గురువారం ప్రజలు అర్జీలు తీసుకొని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, జిల్లా సహకార శాఖ అధికారి శ్యామ్ సన్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా ఉద్యాన శాఖ అధికారి జన్నెమ్మ మార్కెటింగ్ శాఖ ఏడి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రీల్స్ కాంపిటీషన్‌లో క్విస్ విద్యార్థులకు బహుమతులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: డిసెంబర్ 1 ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా ఎయిడ్స్ ప్రాజెక్ట్ వారు విద్యార్థులకు రీల్స్ కాంపిటీషన్ నిర్వహించారు. ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన అనే అంశంపై నిర్వహించిన రీల్స్ కాంపిటీషన్‌లో జిల్లా వ్యాప్తంగా ఉన్న కాలేజీలు, స్కూళ్లకు చెందిన విద్యార్థులు రీల్స్ చేసి పంపించారు. వాటిలో క్విస్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. క్విస్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులు చందు, లక్ష్మీప్రసన్న టీం సభ్యులు ప్రథమ బహుమతి సాధించారు. క్విస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీకి చెందిన పల్లవి, తేజస్వి, మేఘన, లక్ష్మీ లహరి, పూజిత, వర్షిత బృందం రూపొందించిన రీల్‌కి రెండో బహుమతి లభించింది. ఎయిడ్స్ డే సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొని, అనంతరం 20 ఎయిడ్స్ బాధిత కుటుంబాలకు నిత్యావసరాలను అందజేశారు. పిల్లలకు తినుబండారాలు, చాక్లెట్లు ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ డాక్టర్ సూర్య కళ్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ శ్రీగాయత్రి అభినందించారు. విద్యార్థులకు చదువుతో పాటు సేవ రంగంలో కూడా ప్రాముఖ్యత ఇచ్చేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని బీ-ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్ కిశోర్ అన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ వాలంటీర్లు బి.విజయ్ కుమార్, జయరాం గోపాల్, కుశవంత్, భార్గవ్‌లను, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ధనుమూర్తిలను ప్రిన్సిపల్ అభినందించారు.

# విద్యార్థులు హెచ్ఎంకు షెడ్ నిర్మాణానికి 73,216 విరాళం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుతున్నటువంటి పిల్లలకు భోజనశాల షెడ్డు ఏర్పాటుకు 1992-93 సం.లో పదవ తరగతి చదివినటువంటి అద్దంకి మధుసూధన రావు ఆధ్వర్యంలో తన స్నేహితుల సహాయంతో అప్పటి వారి గురువులు అయినటువంటి బల్లాని ఆదినారాయణ, గొటికె రవీంద్రనాథ్ రెడ్డి, ముత్తుముల రామచంద్రారెడ్డి చేతుల మీదుగా స్కూలు ప్రధానోపాధ్యాయురాలు బారెడ్డి అనురాధకు రూ.73,216లు షెడ్ నిర్మాణమునకు 1992-93 పదవ తరగతి విద్యార్థులు విరాళంగా ఇచ్చారు. సహాయం చేసిన స్నేహితులు చీతిరాల విక్రమ్, ఆదోని, సునీల్ కుమార్, బోయలపల్లి ప్రసాద్, శ్రీను, శేఖర్, ముక్కర వెంకటేశ్వర రెడ్డి, మధు కిరణ్, ముస్తఫా, శ్రీకాంత్, హరి, తాళ్లపల్లి మారుతి ప్రసాద్, సుధాకర్, గంగిశెట్టి ప్రసాద్, కొండా బాల అంకిరెడ్డి, యూ.వెంకటరమణ, జాకీర్, విట్టా కోటి, గుడూరి వరప్రసాద్, కిరణ్, శివ, బొబ్బుడి రంగస్వామి, కె.కిరణ్ కుమార్, గాదంశెట్టి శేషావలి, దింతకుర్తి శ్రీహరి ప్రసాద్, అద్దంకి మధుసూధనరావు, ఆయూబ్, పువ్వాడ మోహన్ రావు, విట్టా శ్రీహరిబాబు, వాడకట్టు కిషోర్ కుమార్, తుమ్మలూరి సుదర్శన్ రెడ్డి, పాణ్యం నాగేశ్వరరావు సహకరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సింహ ద్వారం పూజలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం దాస్ నగర్ లో గ్రామస్తుల సహకారంతో నిర్మాణం అవుతున్న లుదరన్ ప్రార్ధన మందిరమును శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సందర్శించారు.సింహద్వారం నిలబెట్టే ప్రార్ధన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ గంపుల కన్నయ్య మాట్లాడుతూ ప్రార్ధన మందిరం నిర్మాణంకు 5 లక్షలు విరాళం ఇవ్వనున్న శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, వెంకటస్వామి ,పిట్ల వసంతరెడ్డి,మేకల యర్మీయా ,షేక్ బాజీ ,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష,సయ్యద్ రఫీ ,పులుగు రాంబాబు రెడ్డి, పిట్టు చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ కరపత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేగేశన



పిట్టలవాని పాలెం, మేజర్ న్యూస్: పిట్టలవానిపాలెం మండలం సంగుపాలెం క్రీస్తు నిరీక్షణ ప్రార్ధన మందిరము మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన నిర్వహించ తలపెట్టిన సెమీ క్రిస్మస్ వేడుకలకు సంబంధించిన కరపత్రములను సోమవారం స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు ఎల్ వెంకటపతి రాజు, సాంబమూర్తి రాజు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతిభ ఉపకార వేతనాల పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: జాతీయ ప్రతిభ ఉపకార వేతనాల పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఎన్ఎంఎంఎస్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సోమవారం స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఆయన సమావేశం నిర్వహించారు. జాతీయ ప్రతిభ ఉపకార వేతనాల పరీక్షలు ఈనెల 8వ తేదీన జిల్లాలో జరుగుతాయని కలెక్టర్ చెప్పారు. జిల్లా వ్యాప్తంగా పది పరీక్షా కేంద్రాలలో పరీక్షలు జరుగుతాయన్నారు. 2,126 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించామన్నారు. పదిమంది చీఫ్ సూపరింటెండెంట్లు, మరో 10 మంది అధికారులు, 99 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రాథమిక వైద్యం అందించడానికి 20మంది ఏఎన్ఎం లను నియమించామన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, డీఈవో పురుషోత్తం, అనుబంధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**పరీక్షా కేంద్రాల వివరాలు:**

ఎస్.ఆర్, పి ఎం హై స్కూల్ చీరాల 240 మంది విద్యార్థులు,ఏ ఆర్ యం పి యల్ హై స్కూల్ పేరాల 240 మంది విద్యార్థులు,మథర్ థెరిసా హై స్కూల్ కొత్తపేట,చీరాల 204 మంది విద్యార్థులు, జడ్పీహెచ్ఎస్ కొత్తపేట చీరాల 240 మంది విద్యార్థులు, మౌంట్ ఫోర్ట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పేటేరు 240 మంది విద్యార్థులు, ఎం పి ఎల్ హై స్కూల్ రేపల్లె 240 మంది విద్యార్థులు ఎస్పీబీఎం జడ్పీ హై స్కూల్ పేటేరు, రేపల్లె 220 విద్యార్థులు, ఎం పి ఎల్ హై స్కూల్ బాపట్ల 168 మంది విద్యార్థులు, ఎస్ ఎం గవర్నమెంట్ హై స్కూల్ ఫర్ గర్ల్స్ బాపట్ల 168 మంది విద్యార్థులు, బాపట్ల హైస్కూల్ బాపట్ల 166 మంది విద్యార్థులు.

# డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ విన్నపానికి మంత్రి లోకేష్ సానుకూలత

**దర్శిలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నిర్మాణానికి ఐటీ మంత్రి నారా లోకేష్ అంగీకారం**

**మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ లక్ష్మి**



దర్శి మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన దర్శి పట్టణంలో డిగ్రీ కాలేజీ అవసరం ఎంతైనా ఉందని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్‌కి విన్నవించారు. ఉండవల్లిలో సోమవారం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువనేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ నిర్మాణం, సభ్యత్వ నమోదు పలు అంశాలపై లోకేష్‌తో సుదీర్ఘంగా అరగంట పాటు చర్చించారు ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ అటు పార్టీ కార్యక్రమాల పరంగా సభ్యత్వ నమోదులోను ప్రభుత్వ పథకాల అమలు పనితీరుపై దర్శి ఇన్చార్జ్‌గా డాక్టర్ లక్ష్మి చేస్తున్న కృషిని లోకేష్ అభినందించారు. మీ భవిష్యత్తుకు భరోసా నాది కూటమి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యేందుకు పార్టీని అభివృద్ధి చేసేందుకు మీరు చేస్తున్న కృషిని అభినందిస్తున్నానన్నారు. అదే విధంగా నియోజకవర్గంలో టిడిపి కార్యాలయం నిర్మాణానికి స్థలం కేటాయించాలని నిర్మాణ బాధ్యత నేను తీసుకుంటామని డాక్టర్ లక్ష్మి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లగా జిల్లా స్థాయిలో ముందు కార్యాలయాలు ఏర్పాటు చేశాక నియోజకవర్గస్థాయిలో కార్యాలయాల ఏర్పాటుకు చర్యలు తీసుకుందామని లోకేష్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు లోకేష్ తో నేడు జరిగిన భేటీ ఎంతో సంతృప్తిగా ఉందని దర్శి అభివృద్ధికి లోకేష్ ఇచ్చిన హామీ పట్ల కృతజ్ఞతలు తెలిపారు.



## దివ్యాంగుల్లో ఉత్సాహం నింపేలా క్రీడలు

**పోటీలను ప్రారంభించిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

ఒంగోలు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొన్ని దివ్యాంగ విద్యార్థులను ప్రోత్సహించేలా వారికి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అన్నారు. ఈ నెల 3వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఒంగోలులోని డిఆర్ఆర్ఎం ఉన్నత పాఠశాలలో దివ్యాంగ విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని దివ్యాంగ విద్యార్థులను ప్రోత్సహించుటకు 10 క్రీడా అంశాల్లో ఈ రోజు దివ్యాంగ విద్యార్థులకు క్రీడలను నిర్వహించడం జరుగుచున్నదన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 300 మంది దివ్యాంగ విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొనుచున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ ఎడి అర్చన, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక్, ఎస్సి కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి అంజల, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి రజనీ కుమారి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదిలక్ష్మి, ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల, ఉమా మనోవికాస కేంద్రం. ఎస్.ఆర్.కె చెవిటి మూగపిల్లల, పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించాలి

**గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు కృషి చేయాలి**

**వలేటివారిపాలెం మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే ఇంటూరి**





కందుకూరు, మేజర్‌న్యూస్: వలేటివారి పాలెం మండలం ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మండల, పంచాయతీలు వారిగా ఉన్న నిధుల వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి సత్వరం ప్రజలకు న్యాయం చేసే విధంగా పనిచేయాలని అధికా రులను సూచించారు. పంచాయతీ కార్యదర్శులు వారి వారి గ్రామాల్లో పారిశుద్ధ్యం వీధిలైట్లు తాగునీటి నిర్వహణ ప్రజలకు సక్రమంగా జరిగే విధంగా చూడాలని పేర్కొన్నారు. గ్రామాల్లో సీజన్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని మురుగునీరు ప్రవహించే కాలువల్లో పారిశుద్ధ్య పనులను సత్వరం పూర్తి చేయాలని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతులైన రోడ్లు, కాలువలు, స్మశాన వాటికల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. మండలంలో రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కఠినంగా వ్యవహరించాలని నాగేశ్వరరావు అధికారులకు సూచించారు.అనంతరం ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## ఏఈ సునీల్‌కుమార్‌తో రాజారావు మర్యాదపూర్వక భేటీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎంతో ప్రాధాన్యత కలిగిన ఏపీ ఎంఎస్ఐడిసి హెడ్ క్వార్టర్‌లో విధులు నిర్వహిస్తూ గుంటూరులో ఏపీఎంఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా నియమింపబడ్డ ఎం.సునీల్‌కుమార్‌ని ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినుకొండ రాజారావు ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎంతో నిజాయితీగా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ మన్ననలను పొందుతున్న సునీల్ కుమార్ గుంటూరు రావడం చాలా ఆనందదాయకమన్నారు. విధులే కాకుండా ఉద్యోగ హక్కుల కోసం కూడా ఆయన చేయు ప్రయత్నం అభినందనీయమని వినుకొండ రాజారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు జయప్రకాష్, శివకుమార్, నాగేశ్వర రెడ్డి, రామకృష్ణ, వెంకట్రావు, బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆలిండియా పోలీస్ బ్యాండ్ పోటీల్లో ఏఆర్ కానిస్టేబుల్ ప్రతిభ

**అభినందించిన ఎస్పీ ఏఆర్ దామోదర్**




ఒంగోలు, మేజర్‌న్యూస్: నవంబర్ 16 నుండి 22 వరకు నాగాలాండ్‌లోని దిమాపూర్‌లో జరిగిన 25వ ఆల్ ఇండియా పోలీస్ బ్యాండ్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొని బగల్స్ విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించిన బృందంలో ఒకరైన ఈవి నరసింహులును జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ జిల్లా కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒకవైపు పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూనే మరోవైపు సంగీతం పట్ల ఆసక్తితో నిరంతర సాధన చేస్తూ జాతీయస్థాయిలో పతకాలు సాధించడం రాష్ట్ర పోలీస్ శాఖకు గర్వకారణమని ప్రశంసించారు. పోలీసుల్లో ఐక్యత, క్రమశిక్షణ, అంకితభావాన్ని పెంపొందించడం లో, పోలీసులకు, సమాజానికి మధ్య బంధాలను బలోపేతం చేయడంలో పోలీసు బ్యాండ్‌లకు ప్రాముఖ్యత ఉందని పేర్కొన్నారు. పోలీస్ దళాలకు ఆదేశాలు, సంకేతాలు ఇవ్వడానికి, సమన్వయం, యుక్తి చేయడానికి, మార్చ్ సమయంలో లయను అందించడానికి డ్రమ్స్, బగుల్స్, ట్రంపెట్స్ వంటి వాయిద్యాలు ఎంతో దోహపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

**– 'మీకోసం'లో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం –**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ధ్యేయంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, లోకేశ్వర రావుతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని హితవు పలికారు. వచ్చిన ప్రతి ఒక్క అర్జీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితిల్లో అర్జీలు పెండింగ్ ఉండరాదని, రీ ఓపెన్ కారాదని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఈరోజు నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో 228 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలిపాడ్యమి వేడుకలు



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీశిరిడి సాయిబాబా దేవస్థానం నందు సోమవారం 'పోలి పాడ్యమి' సందర్భంగా శ్రీ భవాని శంకర స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా దేవతా మూర్తులను పట్టు వస్త్రాలు, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. కార్తీక మాసం ముగిసిన చివరి సోమవారం కావడంతో మహిళలు కార్తీక దీపాలు వెలిగించి స్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు, దేవకి సుబ్రమణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, విసి రామశాస్త్రి, ఏసి చెంచులు, మండల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదులో మన్నేపల్లి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం అధిష్టానం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అదేశాలమేరకు సోమవారం మండల కేంద్రమైన సి.ఎస్.పురంలో టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో పలువురు యువకులను, అభిమానులను స్థానికులను కలిసి టిడిపి సభ్యత్వంతో ప్రమాదభీమా సౌకర్యం ఇతర అవకాశాలు గురించి ప్రజలకు యువకులకు వివరించి పలువురిని టిడిపి సభ్యులుగా నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి కార్తీక్, టీడీపీ కుటుంబ సభ్యులు ఉన్నారు.

## నారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.1,04,670లు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం 1,04,670 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్య నిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలి పా రు. పూజా టికెట్ల ద్వారా రూ.50,710లు, లడ్డుప్ర ్సాదం ద్వారా రూ.22,480లు, శాశ్వత అన్నదాన పథకా నికి రూ.22,480లు, ఇతర విరాళాలు ద్వారా రూ.9వేలు వచ్చినట్లు ఇఓ తెలిపారు. అదేవిధంగా ఆదివారం సాయ ంత్రం కార్తీకమాస ముగింపు సందర్భంగా ప్రత్యేక పూజ లు నిర్వహించి కార్తీక అఖండ దీపోత్సవం నిర్వహి ంచా రు. కార్యక్రమాల్లో దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కె.చిన ఆదినారాయణ, పలువురు భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణంలో రామకూరు వాసి మృతి



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణం కలవకూరు రోడ్డులో మురుగు కాలువలో పడి పంగులూరు మండలం రామకూరుకు చెందిన వ్యక్తి ఆనంద రావు(58) మృతిచెందాడు. ఈ సంఘటన సోమవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. అందిన సమాచారం మేరకు జే.పంగులూరు మండలం రామకూరుకు చెందిన ఆనందరావు కుటుంబ పోషణ నిమిత్తం భార్యాబిడ్డలతో కలిసి పొదిలిలో నివాసముం టున్నాడు. సోమవారం మధ్యాహ్నం స్వగ్రామంవెళ్లేందుకు అద్దంకి వచ్చాడు. స్నేహితుడ్ని కలుసుకుని మాట్లాడిన తరువాత స్వగ్రామం వెళ్లేందుకు కలవకూరు రోడ్డులో నిలబడి ఉన్నాడు. ఆ రూట్లో వెళుతున్న ఆటోలు ఆపక పోవట ంతో మురుగు కాలువ గట్టుపై కూర్చున్నాడు. కొద్ది సేప టి తరువాత ఒక్కసారిగా కాలువ లోకి కూలిపోయా డు. మురుగుకాలువలోకి తల ఇరుక్కుపోవటంతో ఊపి రాడక సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీయి ంచి వివరాలు సేకరించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న కుటుంబసభ్యులు మృతదేహాన్ని స్వగ్రామం తరలి ంచారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

## క్రీడా జ్ఞాన పరీక్షకు రిజిస్ట్రేషన్ చేసుకోండి: కె.పాల్‌కుమార్



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు చైతన్య కశ్యప్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో క్రీడా భారతీ పురస్కారాలు 2024 కోసం డిసెంబర్ 8వ తారీఖున పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కె పాల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థులు తల్లిదండ్రులు వ్యక్తిగత రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అన్నారు. పూర్తి వివరాలకు https://kreedabharathiap.org వెబ్సైట్ లో చూడచ్చని తెలిపారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన మొదటి ముగ్గురికి బహుమతులు ప్రధానం చేస్తారని తెలిపారు.మొదటి బహుమతి లక్ష రూపాయలు, రెండవ బహుమతి 50,000 మూడో బహుమతి 25,000.

# శ్రీరాజ్యలక్ష్మి అమ్మవారికి సామూహిక కుంకుమార్చన



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయంలో సోమవారం శ్రీ రాజ్యలక్ష్మి భజన మండలి ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన,పూజలు వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్గనైజర్ మానేపల్లి ఉమామహేశ్వరి మాట్లాడుతూ మార్గానాం మార్గశీర్షో అని భగవానుడు భగవద్గీతలో చెప్పారని,మార్గశిర మాసం శ్రీకృష్ణ పరమాత్మ కి ఎంతో విశేషకరమైనదని,అలాగే శ్రీలక్ష్మి అమ్మవారికి కూడా మార్గశిర వ్రతాలు చేస్తూ ఉంటామన్నారు.ఈ మార్గశిర మాసం విష్ణుమూర్తికి, లక్ష్మీదేవికి ఎంతో ప్రీతికరమైన మాసంగా ఆమె పేర్కొన్నారు. 1958వ సంవత్సరంలో మార్గశిర పౌర్ణమి రోజున కీర్తిశేషులు మానేపల్లి లింగయ్య,శ్రీరాజ్యలక్ష్మి అమ్మవారిని ప్రతిష్ట చేశారని చెప్పారు.అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా పూజ ప్రసాదాల నిమిత్తం ఒక లక్ష 116 రూపాయలను ఆడిటర్ స్వర్గీయ నరసింహారావు సతీమణి విరాళం అందజేశారన్నారు.ఈ కార్యక్రమంలో మానేపల్లి శైలజ కుమారి,కోట యశోదా దేవి,బుర్లే అరుణకుమారి,చెన్నగిరి శారద కాలింగి హేమలత,దర్శి శశికళ, మానేపల్లి ధనలక్ష్మి,మానేపల్లి మహి తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్‌లో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ




పెద్దారవీడు, మేజర్‌న్యూస్: స్థానిక కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ పెద్దారవీడు మండలంలో నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ అన్నా క్రిష్ణ చైతన్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్ మాట్లాడుతూ, మార్కాపురం గవర్నమెంట్ హాస్పటల్ వారితో కలిసి పెద్దారవీడు మండల గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి, ఎయిడ్స్ గురించి అవగాహన కార్యక్రమం చేశామని తెలిపారు. అలానే ఎయిడ్స్‌ని ఎలా నివారించాలి, ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఒకవేళ వచ్చిన వాటిని ఎలా నిర్మూలించుకోవాలి, అనే వాటిపై ప్రజలకు అవగాహన కల్పించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి.ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి.రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్, కే.రాముడు, కే.కిషోర్ బాబు, ప్రసన్న మురళి, జే.రమణారెడ్డి, ఏ.అమృతవల్లి, పి.మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్.రంగస్వామి, ఎన్‌వివిఎస్ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనం విజయవంతం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: హిందూ సమ్మేళన కన్వీనర్ గిద్దలూరు పట్టణ హిందూ సమ్మేళన కన్వీనర్ అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో గిద్దలూరు పట్టణ విటా సుబ్బరత్నము కళ్యాణ మండపంలో జరిగిన హిందూ సమ్మేళనంలో అపిసెట్టి ఉదయ్ శంకర్ మాట్లాడుతూ జనవరి 5వ తేదీన జరుగు హైందవ శంఖారావం విజయవంతం అవడంలో ప్రతి హిందూ తప్పని సరిగా పాల్గొని విజయవంతం చేయాలని, ఈ విజయవంతంలో గిద్దలూరు పరిసర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని హిందూ ఐక్యత కోసం పాటు పడడం ప్రతి హిందూ భాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పీ నాయకులు పీ.బ్రహ్మానంద రెడ్డి, ఏస్ఏస్ఎఫ్ నాయకులు మహిళా కన్వీనర్ బి.మాధవి, పీ.బాలకృష్ణ రెడ్డి బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, కె.చంద్ర మోహన్, కొప్పుల నరసింహులు, మునగ నూరి రామకృష్ణ,కొప్పరపు నాగేశ్వర రావు, రమేష్, బీజేపీ యువ నాయకులు కె.కృష్ణ, హిందూ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

# గిద్దలూరు వాసికి లైఫ్ టైం అచీవ్‌మెంట్ డాక్టరేట్ అవార్డు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని వివేకానంద కాలనీకి చెందిన కీ.శే డ్రాయింగ్ మాస్టర్ పీరాన్ వలి కుమారుడు డాక్టర్ షేక్ మహమ్మద్ రఫీ హైదరాబాద్లోని నాదర్ గోల్ ప్రాంతంలో సంపూర్ణ ఆయుర్వేద నిలయంను స్థాపించి కీళ్లనొప్పులు, పక్షవాతం, క్యాన్సర్, సర్వరోగాలు గల రోగులకు వైద్య సేవలిందిస్తు పేరు ప్రఖ్యాతలు పొందారు. ఈయన రోగులకు అందిస్తున్న సేవలను గుర్తించిన ది అమెరికన్ యూనివర్సిటీ ఫర్ గ్లోబల్ పీస్ సంస్థ వారు, సైఫా బుక్ ఆఫ్ రికార్డు వారు లైఫ్ టైమ్ అచీవ్మెంట్ డాక్టరేట్ అవార్డు -2024కు డాక్టర్ మహమ్మద్ రఫీని ఎంపిక చేశారు. నిన్నటిరోజున ఆదివారం ముంబైలోని సోఫియా బాబా ఆడిటోరియంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో అమెరికా యూనివర్సిటీ సంస్థ ప్రతినిధులు, సైఫా బుక్ ఆఫ్ రికార్డ్-2024 సంస్థ ప్రతినిధులు అవార్డు గ్రహీత డాక్టర్ షేక్ మహమ్మద్ రఫీ సతీమణి గౌసియా బేగంకు అందజేశారు. డాక్టర్ మహమ్మద్ రఫీ రోగులకు వైద్యసేవలో అందించే క్రమంలో అందుబాటులో ఉండాల్సి రావడంతో వారి సతీమణి ఈ అవార్డును ముంబైకి వెళ్లి అందుకున్నారు. డాక్టర్ మహమ్మద్ రఫీ తండ్రి పీరాన్ వలి గిద్దలూరు పట్టణంలో పలువురికి ఆయుర్వేద వైద్య సేవలు అందించేవారని, వారిని ఆదర్శంగా తీసుకున్న కుమారుడు మహమ్మద్ రఫీ హైదరాబాద్లో సంపూర్ణ ఆయుర్వేద నిలయంను ఏర్పాటుచేసి సర్వరోగాలకు ఆయుర్వేద మందులు అందిస్తూ ఆ ప్రాంత ప్రజల మన్ననలు పొందారు. వారు అందించిన సేవలకు ఈ అవార్డులు రావడం పట్ల గిద్దలూరు ప్రాంత వాసులు డాక్టర్ మహమ్మద్ రఫీకి హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# శ్రీరామ వృద్ధుల ఆశ్రమానికి నిత్యావసర సరకులు వితరణ



అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండలోని శ్రీ రామ వృద్ధుల ఆశ్రమానికి నిత్యావసర సరకుల వితరణ కార్యక్రమం సోమవారం జరిగింది.విశ్రాంత టెలికామ్ ఏ ఈ, సీనియర్ రొటేరియన్ పసుపులేటి ఆంజనేయులు మనుమ రాలు, (వెంకట సురేష్ బాబు, వసుప్రద ల కుమార్తె) యశ్విత పుట్టినరోజు సందర్భంగా, ఆంజనేయులు సౌజన్యం తో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య తెలిపారు. ఈ సందర్భంగా బర్త్ డే కేక్ కట్ చేసి యశ్విత కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో రోటరీ అధ్యక్షులు కార్యదర్శి చుండూరి మురళీ సుధాకర రావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు పసుపులేటి ఆంజనేయులు, అళహరి హరిప్రసాద్, అద్దంకి లేవిప్రసాద్ ,ఆశ్రమ నిర్వాహకులు రావూరి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వాములకు అల్పాహార వితరణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని పామూరు రహదారి నందు గల అయ్యప్పస్వామి దేవస్థానం పీఠంలో ఆదివారం సాయంత్రం అయ్యప్ప, శివ, ఆంజనేయ, గోవిందా, భవానీ మాల ధార ణ స్వాములకు పట్టణానికి చెందిన చిట్టెగురవమ్మ కుమారుడు గోపి అల్పాహారాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా స్వాములు పీఠం పట్టువస్త్రంతో సత్కరించి అల్పాహార దాతలను అభిన దించారు. కార్యక్రమంలో అల్పాహారం దాతలు, స్వాములు, స్థానికులు పాల్గొన్నారు.

## ఇన్‌ఛార్జి తహసీల్దార్‌గా బాలకిషోర్



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల ఇంచార్జీ తహసీల్దార్ ఎ.బాల కిషోర్ సోమవారం బాధ్య తలు స్వీకరి ంచారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఎండి నయీ మ్ అహ్మద్ వ్యక్తిగత కారణాల రీత్యా సెలవులు పెట్టగా ఆయన స్థానంలో యర్రగొండపాలెం తహసీల్దార్‌గా పనిచే స్తున్న బాల కిషోర్‌ను పుల్లలచెరువు ఇంచార్జి తహసీల్దార్‌గా పై అధికారులు నియమించడంతో సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

## విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలోని విద్యార్థినిలకు దుప్పట్లు ఎమ్మెల్యే కందుల నారాయ ణరెడ్డి, సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వము అందించు సేవలను విద్యార్థులు వినియోగించుకొని, మీరు ఎంచుకున్నటువంటి లక్ష్యాలను సాధించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలిపారు.

## పొలాలను పరిశీలించిన వ్యవసాయాధికారులు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాకిచర్ల గ్రామంలో నీట మునిగిన వరి పొలాలను సహాయ వ్యవసాయ సంచాలకులు పి.అనసూయ, శాస్త్రవేత్త వెంకటేష్, వ్యవసాయాధికారిణి బి.తిరు మల జ్యోతి సోమవారం పరిశీలించారు.

## జనసేన 'జనవాణి'లో మలగా రమేష్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'జనవాణి' కార్యక్రమంలో ఒంగోలు నగర జనసేన అధ్యక్షులు, 38వ కార్పొరేటర్ మలగా రమేష్ పాల్గొన్నారు. ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావులతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన వారు తమ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్జీలు రూపంలో స్వీకరించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని అర్జీదారులకు తెలియజేశారు. జనవాణిలో మలగా రమేష్‌తో పాటు కృష్ణా జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ, లీగల్ సెల్ ప్రతినిధి శీలం నాగ వెంకటరత్నంలు ఉన్నారు.

## కామాక్షి చంద్రమౌళీశ్వరస్వామికి పూజలు



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురంలోని అతిపురాతన చరిత్ర కలిగిన శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం నందు సోమవారం మార్గశిర మాసం ఆరంభం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకం అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించి అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా భక్తులు పాల్గొని కామాక్షి సమేత చంద్రమౌళీ శ్వరస్వామిని దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ప్రారంభోత్సవానికి సిసి రోడ్లు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల వెల్లిగండ్లలో అంతరహదార సిసి రోడ్లు పూర్తయి ప్రారంభానికి రెడీ అయినవి కనిగిరి శాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి చొరవతో మండల కేంద్రంలో ఖాళీగా ఉన్న వీడులనూ 65లక్షలతో మంజూర చేసి ఒక కేవలం ఒక మాసంలోనే పూర్తి చేశారు. కనిగిరి శాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విజయం పొందుతానే వెలిగండ్ల మండల సమావేశం తొలి సమావేశంలో ఆయన పాల్గొనగా గ్రామస్తులు సిసి రోడ్లు లేవని తెలుపుగా వెంటనే సంబంధిత అధికారులను ఎస్టిమేట్ వేసి పంపించి నిధులను మంజూరు చేశారు. ఇప్పుడు అన్ని వీధులకు సిసి రోడ్లు వేశారు. దీనితో గ్రామస్తులు ఉగ్ర నరసింహారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## పెట్రోల్ బంకు ఏర్పాటు ప్రతిపాదనను విరమించాలి

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో పెట్రోల్ బంకు ఏర్పాటుకు చేసిన ప్రతిపాదనను విరమించుకోవాలని స్కంద పూరి అభివృద్ధి కమిటీ నాయకులు కోరారు. ఈ మేరకు కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, నేతి మహేశ్వరరావు, పాలేటి కోటేశ్వరరావు బి.వెంకటేశ్వరరావు, తోకల వెంకటేశ్వర్లు, నరేష్ ముప్ప వరం కిషోర్, పులిచెర్ల సుబ్బారెడ్డి పొడపాటి శ్రీనివాసరావు సిపిఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి: ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా ఫిర్యాదులకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కారించాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసంకు 65 ఫిర్యాదులు అందాయి. జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు వారి అర్జీలను ఉన్నత పోలీస్ అధికారులు స్వయంగా స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడి ఆ ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి త్వరితగతిన తగిన న్యాయం జరిగేలా చూడాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎక్కువగా ఆర్థిక లావాదేవీలు, భూవివాదాలు, జాబ్ ఫ్రాడ్స్ ఇతర విషయాలపై పిర్యాదులు అందాయి. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ దేవ ప్రభాకర్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు ప్రభాకర్ రెడ్డి, రజియా సుల్తానా, సిబ్బంది పాల్గొన్నారు.

# బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు



దర్శి మేజర్ న్యూస్. గ్రామాలలో బెల్ట్ షాప్ నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ కె.శ్రీనివాసరావు అన్నారు. అక్రమ మద్యం అమ్మకాలు(బెల్టు షాపులు) నిరోధించుటలో భాగంగా దర్శి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తాళ్ళూరు మండలములోని బొద్దికూరపాడు గ్రామంలో దాడులు చెసి అక్రమంగా మద్యం విక్రయాలు చేస్తున్న వెంకటేశ్వర్లు అను వ్యక్తి వద్ద నుండి 180 యం.యల్ పరిమాణము గల (15) ఆఫీసర్స్ స్ ఛాయస్ ఎలాగాంట్ విస్కీ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. దర్శి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అన్ని మద్యం షాపులు కూడా ప్రభుత్వ నిబంధనల మేరకు నడపబడుచున్నవి. ఎలాంటి అవకతవకలు లేకుండా షాపుల నిర్వహణ జరుగుతుంది. గ్రామాలలో అక్కడక్కడ బెల్టుషాపులు నిర్వహిస్తున్నారనే సమాచారం ఉంది. దానిలో భాగంగానే సోమవారం బొద్దుకోరపాడు గ్రామంలో బెల్టుషాపు పై దాడి నిర్వహించారు. ఈ దాడులలో దర్శి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, హెడ్ కానిస్టేబుల్ కె.ఏడుకొండలు కానిస్టేబుళ్లు షేక్ కాసిం పీరా, పి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకోవాలి



దర్శి, మేజర్‌న్యూస్: భూసార పరీక్షలు నిర్వహించుకొని, ఫలితాలు ఆధారంగా పంటలు సాగు చేసుకోవాలని ఆత్మ పి.డి యం.సుబ్రహ్మణ్యస్వారావు కోరారు. దర్శి సబ్ డివిజన్ పరిధిలోని 8 మండలాలు దర్శి, దొనకొండ, కురిచేడు, కొనకనమిట్ల,మర్రిపూడి,పొదిలి, తాళ్లూరు,ముండ్లమూరు మండలాల వ్యవసాయధికారులకు, వ్యవసాయ విస్తరణాధికారులకు, రైతు సేవా కేంద్రసిబ్బందికి జిల్లా వనరుల కేంద్రం, ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఆర్.కె వివై.రఫార్ పథకము 2024-25 క్రింద కెపాసిటీ ఎన్హాన్స్మెంట్,రబీ పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై సోమవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆత్మా డి. పి. డి. యం. సుబ్రమన్యేశ్వర రావు, జిల్లా వనరుల కేంద్రం సమన్వయకర్త రామ్మోహన్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం,దర్శి హెడ్ డా పి.సంధ్యారాణి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం,దర్శి శాస్త్రవేత్త డాక్టర్ సి. హెచ్ వర ప్రసాద్, కృషి విజ్ఞాన కేంద్రం, దర్శి ఎస్ఎ మేస్టాక్టర్ టి.వేంకటేశ్వరరెడ్డి వరి పంటలో పురుగులు, తెగుళ్ల యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో దర్శి సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్, టెక్నికల్ వ్యవసాయ అధికారి బి సంగమేశ్వర రెడ్డి గ్రామ వ్యవసాయ సహాయకులు, జిల్లా వనరుల కేంద్రం వ్యవసా యాధికారులు ఎ. శైలజారాణి, వి.వి.శేషమ్మ, దర్శి సబ్‌డివిజన్ పరిధిలోని 8 మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రహదారికి ఇరువైపుల చిల్లచెట్లు తొలగింపు



మర్రిపూడి, మేజర్‌న్యూస్: రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి జన్మదిన వేడుకలు ఈ నెల 4వ తేదీన జరగనున్న సందర్భంగా మంత్రికి బహుమతిగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న చిన్న చెట్లనునాయకులు సొంత నిధులతో తొలగించే పనులు చేపట్టనున్నారు. మంత్రి ఆదేశాల మేరకు గుండ్ల సముద్రం నుండి వయా మరిపూడి మీదుగా కూచిపూడి 15 కిలోమీటర్ల మేర ఆర్&బి రహదారికి ఇరువైపులాఉన్న చిల్లచెట్లను నాయకులు,కార్యకర్తల సొంత నిధులతో తొలగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, సీనియర్ నాయకులు రేగుల వీరనారాయణ, మాజీ జెడ్పిటిసి సభ్యులు,టిడిపి సీనియర్ నాయకులు తుళ్లూరి నరసింహరావులు తెలిపారు, మంత్రి డాక్టర్ స్వామి పుట్టినరోజు సందర్భంగా గిఫ్టుగా అభివృద్ధి పనులు చేసేందుకు కార్యకర్తల సొంత నిధులతో నిర్ణయం తీసుకున్నట్లు నాయకులు వీరనారాయణ,నరసింహారావులు తెలిపారు,

## ఘనంగా పోలీ స్వర్గం పూజ

సంతమాగులూరు మేజర్‌న్యూస్:సోమవారం మండలంలోని అన్ని గ్రామాలలో భక్తులు పోలీస్వర్గం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.వేకువజామున లేచి దేవాలయాలలో దీపారాధనలు చేసు కుని మొక్కులు తీర్చుకున్నారు దేవాలయాలలో భక్తులు పెద్దఎత్తున విచ్చేసి పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ జర్నల్‌లో ప్రకాశం ఆర్టికల్ ప్రచురణ

### డాక్టర్ కంచర్ల రామయ్య

కందుకూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ప్రొఫెసర్లు,విద్యార్థులు సంయుక్తంగా రూపొందించిన సాంకేతిక విశ్లేషణ పత్రం ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ జర్నల్ లో ప్రచురణ కావటం తమ కాలేజీ సమర్థతకు తార్కానమని సాంకేతిక డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాలేజీ పరిశోధన విభాగ డీన్ డాక్టర్ లక్ష్మణరావు నేతత్వంలో రూపొందించిన ఈపత్రంలో ఈ.ఈ.ఈ విభాగం ఎస్.ఎన్. మీరావలి, విద్యార్థులు కే.మౌనిషా, కే.వెంకటేష్‌లు సహకరించారని కరస్పాండెంట్ రామయ్య తెలిపారు. పరిశోధనాత్మక విద్యవైపు విద్యార్థులకు ఆసక్తిని పెంపొందించేందుకు ఇద్దరు విద్యార్థులను పత్ర విశ్లేషణలో భాగస్వాములను చేశామ న్నారు. అంతర్జాతీయ స్థాయి జర్నల్ తమ కాలేజీ పేపర్ ప్రచురణ కావడం హర్షనీయమని పలువురు అధ్యాపకులు ఆనందం వ్యక్తం చేశారు. ఇతర విభాగ అధ్యాపకులు కూడా దీన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులను మోటివేట్ చేస్తామని తెలిపారు.



## ప్రజా సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్

పంగులూరు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం గ్రీవెన్స్‌ను నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ సింగారావు అన్నారు. సోమవారం పంగులూరులోని తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌కు 11 అర్జీలు వచ్చినట్లు తాసిల్దార్ సింగారావు తెలిపారు. ఇందులో డిజిటల్ సిగ్నేచర్ కు సంబంధించి రెండు,పొలం కొలతలకు రెండు, పట్టాదార్ పాస్ పుస్తకాల అర్జీలు రెండు, పాస్ పుస్తకం పేరు సవరణ కోసం ఒకటి, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం నాలుగు, మొత్తం 11 అర్జీలు వచ్చాయని ఆయన తెలిపారు.

## 60 మందికి న్యూట్రిషన్ ఫుడ్, దుస్తులు పంపిణీ



చీమకుర్తి, మేజరన్యూస్: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ వేడుకలు భాగంగా డిసెంబర్ 1 వ తేదీన ఒంగోలు స్నేర్డ్ సంస్థ నందు వరల్డ్ ఎయిడ్స్ దినోత్సవ వేడుకలు స్నేర్డ్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. పి. జవహర్ ఆధ్వర్యంలో 60మందికి న్యూట్రిషన్ ఫుడ్, దుస్తులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి స్నేర్డ్ మైగ్రేంట్స్ పీడీ జి జయలక్ష్మి, స్టాఫ్ శివశంకర్,ప్రాజెక్ట్ మేనేజర్ సునీల్ బాబు, మహేశ్వరీ, ప్రసన్న, దావీదు, శేఖర్, సురేష్, హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు

## బీవి సాగర్ ఉత్తమ ప్రతిభా ప్రశంసా పత్రం

ఒంగోలు, మేజర్‌న్యూస్: గత మూడు నెలలుగా 'మీకు తెలుసా' ఐఇసి అవగాహన కార్యక్రమం నిర్వహించడంలో హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఒంగోలు ప్రాజెక్ట్ డైరెక్టర్ బీవి సాగర్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ పిఈలు ఎం.దివ్య, నాగలక్ష్మి విజయలక్ష్మి పాల్గొన్నారు.





# జాతీయ రహదారులుగా స్థాయి పెంపు చర్యలేవి: ఎంపి మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రాల రోడ్లను కొత్త జాతీయ రోడ్లుగా స్థాయి పెంపునకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లో గత అయిదేళ్లలో ఎన్ని రాష్ట్రాల రహదారులను జాతీయ రహదారులుగా స్థాయి పెంచారని, మొత్తం ప్రతిపాదనలు, ఆమోదించినవి, పరిశీలనలో ఉన్నవి, కేటాయించిన నిధుల గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర రోడ్డు రవాణా, హైవేస్ శాఖ మంత్రి నితిన్ జైరాం గడ్కరి వివరణ ఇచ్చారు. జాతీయ రోడ్ల సూత్రాలు, అనుసంధాన అవసరం, అంతర్ ప్రాధాన్యత మరియు నిధుల లభ్యతపై ఆధారపడి రాష్ట్ర రహదారులను కొత్త జాతీయ రహదారులుగా స్థాయి పెంపుచేయుటకు రాష్ట్రాల ప్రతిపాదనలను కేంద్రం ఎప్పటికప్పుడు తీసుకుంటుందని తెలిపారు. గత 5 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ లో 1,830 కిలో మీటర్ల రోడ్లు క్రొత్త జాతీయ రహదారులుగా స్థాయి పెంపుదల చేయడం జరిగిందని,ఏలూరు, ప్రకాశం జిల్లా నుంచి వెళ్ళు మూడు రోడ్లను కూడా జాతీయ రహదారులుగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. ట్రాఫిక్ సాంద్రత, రోడ్ల స్థితి మరియు నిధుల లభ్యతపై ఆధారపడి రోడ్ల అభివృద్ధి, నిర్వహణ నిరంతరంగా జరుగుతుందని, 2019-20 నుండి 2023-24 వరకు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన మొత్తం రూ.35,186 కోట్లతో రోడ్లు నిర్మించడం జరిగిందని కేంద్ర మంత్రి తెలియజేశారు.





## జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారిగా వేణుగోపాల్ బాధ్యతలు

### కలెక్టర్, జేసీలను కలసి పుష్పగుచ్ఛం అందజేత

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి (డి.ఐ.పి.ఆర్.ఓ.)గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పి.వేణుగోపాల్ సోమవారం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, డి.ఆర్.ఓ బి.చిన ఓబులేసులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఇప్పటి వరకూ డి.ఐ.పి.ఆర్.ఓగా పని చేసిన కె.గ్రేస్‌లినోర నవంబరు నెలాఖరున ఉద్యోగ విరమణ చేయగా, ఆ స్థానంలో వేణుగోపాల్ బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో నెల్లూరు జిల్లాలో పనిచేస్తూ బదిలీపై ప్రకాశం జిల్లాకు వచ్చారు.

## విద్యార్థుల భవితకు బాటలు వేసేలా సీఎం పర్యటన

**మొదటి పేజీ తరువాయి** వివరాలు అడిగి తెలుసుకున్నారు ఆయాతరగతి గదులను పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే తల్లిదండ్రుల సమావేశంలో ఎక్కడెక్కడ పాల్గొంటారో చర్చించారు. విద్యార్థులతో చర్చించే ప్రాంతం, భోజనం చేసే ప్రాంతం, పరిశీలించే పాఠశాల భవనం తరగతి గదులను పరిశీలించారు. ముఖ్యమంత్రి హాజరయ్యే విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు కేవలం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులను మాత్రమే పాఠశాలలోకి అనుమతించాలన్నారు. ఇతరులను అనుమతించరాదన్నారు. పాఠశాలలో ఆరు నుంచి పదో తరగతి వరకు విద్యాబోధన జరుగుతుండగా 919 మంది విద్యార్థులు ఉన్నారని చెప్పారు. వారి తల్లిదండ్రులందరిని పిలిపించాలన్నారు. మెనూ ప్రకారమే మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు సిద్ధం చేయాలన్నారు. అధికారులు మరింత పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నంగాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రుల సమావేశానికి ఆహ్వాన పత్రికలను విద్యార్థులే సిద్ధం చేస్తున్నారని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. సృజనాత్మకతతో విద్యార్థులు తయారు చేసిన ఆహ్వాన పత్రికలను సచివాలయాల సిబ్బంది తల్లిదండ్రులకు అందజేస్తారని చెప్పారు. విద్యార్థులతో రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం జయప్రదం చేసేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాట్లను ప్రిన్సిపల్ సెక్రటరీకి ఆయన వివరించారు. పోలీస్ కవాతు మైదానంలో హెలిప్యాడ్ సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, బుడా చైర్మన్ రాజశేఖర్ బాబు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## ప్రజా అర్జీలను పరిశీలించిన ఎస్పీ

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజల చట్టపరమైన సమస్యలు పరిష్కరించడానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి సోమవారం నిర్వహించారు. కుటుంబ సమస్యలు, అత్తారింటి వేధింపులు, ఆర్థిక మోసాలు, భూవివాదాలు ఇతర పలు రకాల సమస్యలను చెప్పుకోవడానికి అర్జీ దారులు జిల్లా నలుమూలల నుండి పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమానికి విచ్చేసినారు. ఎస్పీ వారితో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి అర్జీలను వేగవంతంగా విచారించి చట్టపరిధిలో నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీ దారుల సమస్యను పరిష్కరించడానికి తీసుకున్న చర్యల కు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని తెలిపారు.అర్జీల పై చట్ట ప్రకారం విచారణ జరిపి, త్వరితగతిన సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ ప్రజలకు భరోసా కల్పించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమానికి మొత్తం 55 అర్జీలు వచ్చాయి అని తెలిపారు. అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, సిసిఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మా భూమిని కాపాడండి

**మొదటి పేజీ తరువాయి** పుస్తకాలు కూడా మంజూరై తమ పూర్వీకుల నుంచి అనువంశికంగా వస్తున్న భూమిని అన్యాక్రాంతంగా పోలేబోయిన సురేష్ పేరు మీద అక్రమంగా ఆన్‌లైన్‌లో పేరు ఎక్కించారని తమ భూమిని తమ పేరు మీద ఆన్‌లైన్ చేయాలని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రెవెన్యూ అధికారులు స్పందించి తమ భూమిని ఆన్‌లైన్ చేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

**తహసీల్దార్ విజయ భాస్కర్ ఏమన్నారంటే...** తర్లుపాడు మండలం కారుమానుపల్లి ఇలాకాలో సర్వే నంబర్ 77/9, చెన్నారెడ్డిపల్లి గ్రామ ఇలాకాలో గల 170/1 సర్వే నంబర్లపై ఫిర్యాదు తమ దృష్టికి వచ్చిందని, భూ వివాదంపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## సీఎం పర్యటన భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

**మొదటి పేజీ తరువాయి** కమిషనర్ విజయరామరాజు, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ లతో కలిసి బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్ల సమావేశం నిర్వహణపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే సమావేశానికి ఏర్పాట్లను పరిశీలించారు. తల్లిదండ్రులతో సమావేశం ఎక్కడ, విద్యార్థులతో చర్చా ప్రదేశం, భోజన ప్రాంతం, పాఠశాల భవనం తరగతి గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, బుడా చైర్మన్ రాజశేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంటెక్ ఫుడ్ టెక్నాలజీ కోర్సు ప్రారంభం

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (ఫుడ్ టెక్నాలజీ) కార్యక్రమం ప్రారంభోత్సవం డాక్టర్ ఏ.వి. రమణ (పోస్ట్ గ్రాడ్యుయేట్స్ స్టూడెంట్ డీన్) అధ్యక్షతన ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మి దేవి ( వైస్ ఛాన్సలర్, ఆంగ్రు) గౌరవ అతిథిగా డాక్టర్ ఏ. మణి (డీన్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ) డాక్టర్ పి. సాంబశివరావు (ఇంచార్జ్ డీన్ ఆ స్టూడెంట్ అఫైర్స్) విశిష్ట అతిథులుగా డాక్టర్ పి ప్రసూన రాణి (అసోసియేట్ డీన్ వ్యవసాయ కళాశాల బాపట్ల) డాక్టర్ డి.డి.స్మిత్ (అసోసియేట్ డీన్ డాక్టర్ ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ బాపట్ల) విశ్వవిద్యాలయ విశ్రాంత రిజిస్ట్రార్, కళాశాల విశ్రాంత ప్రొఫెసర్ కళాశాల విశ్రాంత అసోసియేట్ డీన్ లు పాల్గొన్నారు. తమ కళాశాలలో పీజీ ప్రోగ్రాం వచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందని ఈ కళాశాల పూర్వ విద్యార్థులు నేడు ఎంతో ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలుపడానికి గర్వంగా ఉందని



కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.సర్దార్ బేగ్ హర్షం వ్యక్తం చేశారు. ఎంటెక్ ప్రోగ్రాం ప్రవేశపెట్టడం విశ్వవిద్యాలయానికి మైలు రాయిగా నిలుస్తుందని, ఇది మన విశ్వవిద్యాలయం అభివృద్ధిని సూచిస్తుందని డాక్టర్ ఏ.వి. రమణ (డీన్ ఆఫ్ పీజీ స్టూడెంట్స్) తెలిపారు. నేటి విద్యార్థులే మన దేశం యొక్క భవిష్యత్తుని దేశాభివృద్ధిలో ఫుడ్ టెక్నాలజీ విద్యార్థుల ప్రధాన పాత్ర పోషిస్తారని విద్యార్థుల యొక్క ప్రాముఖ్యతని డాక్టర్ పి.సాంబశివరావు తెలిపారు. ఆహారం చాలా విలువైనది ప్రపంచ నలుమూలల్లో ఉన్న ప్రజలను ఏకం చేయగల శక్తి ఆహారానికి మాత్రమే ఉంది అని, బీటెక్ ఫుడ్ టెక్నాలజీ ప్రారంభించిన 21 సంవత్సరాల తర్వాత ఎం.టెక్ ఫుడ్ టెక్నాలజీ ప్రారంభం అయింది అని డాక్టర్ ఏ. మణి తెలిపారు. భారతదేశంలో వ్యవసాయ ఉత్పత్తి అధికంగా ఉంది కానీ ప్రాసెసింగ్ తక్కువగా ఉండడం వలన చాలా ఉత్పత్తి వ్యర్థం అవుతుంది, ప్రాసెసింగ్ చేయడం వల్లనే ఆహారాన్ని నిల్వ చేయడం సాధ్యమవుతుంది తద్వారా ప్రజలందరికీ ఆహారం అందుతుంది అని డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మి దేవి తెలిపారు. మధ్యాహ్న భోజన అనంతరం బీటెక్ ఫుడ్ టెక్నాలజీ కోర్సు(2కె24) నూతన విద్యార్థులకు వారి సీనియర్ (2కె23) విద్యార్థులచే ఫ్రెషర్స్ డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ వివి సత్యనారాయణ, డాక్టర్ వీరరాఘవయ్య, డాక్టర్ భాస్కర రావు, డాక్టర్ విష్ణు శంకర్ రావు, డాక్టర్ లక్ష్మి, కళాశాల బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.